ANN తెలుగు

Follow: @ANNTELUGU

REGISTERED NUMBER APTEL/2014/58382

13-01-2026

# మహా పత్రిక

తిరుపతి, హైదరాబాద్ | సంపుటి- 23 | సంచిక- 19 | పేజీలు-04 | వెల-రూ.6

PUBLISHED FROM TIRUPATI | HYDERABAD | మంగళవారం | WWW.EPAPER.MAHAADAILY.COM

## సంచలన కథనాలకు కేరాఫ్ మహా తెలుగు దినపత్రిక

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### మహా 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ హన్మకొండ మహా;** సంచలన కథనాలతో అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న మహా తెలుగు దినపత్రిక వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా మహా పత్రిక వరంగల్ ప్రతినిధి ఈద శ్రీనాథ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. మహా తెలుగు దినపత్రిక మీడియా రంగంలో ఒక కొత్త ఒరవడి తో ప్రజల ముందుకొచ్చి అనతి కాలంలోనే అన్ని వర్గాల్లో మంచి పేరు తెచ్చుకుంది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజల ముందుంచి కొత్త ట్రెండు ను సృష్టించిందన్నారు. మహా తెలుగు దినపత్రిక తో పాటు ఏఎన్ఎన్ చానల్ ప్రజలను మేలుకొలిపే విధంగా మరింత మంచి కథనాలతో దినదినాభివృద్ధి చెందాలని తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు మరింత చేరువ కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహా పత్రిక పాఠకులకు యజమాన్యానికి, పత్రికా ప్రతినిధులకు వరంగల్ జిల్లా ప్రజలకు భోగి, మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఎండి అయూబ్ అలీ, డిఆర్ఓ ఎం విజయలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టాప్ న్యూస్

### నేనే వెనెజువెలా అధ్యక్షుడిని

- ట్రంప్ సంచలన పోస్టు

02

### ఆటోమేటిక్ ట్రాఫిక్ చలాన్లు ఇవ్వండి: డిస్కౌంట్లు వద్దు

సైబర్ క్రైమ్, డ్రగ్స్, హత్యల కంటే పెద్ద సమస్యగా ఉల్లంఘన : సీఎం రేవంత్ రెడ్డి

02

### బాస్ ఈజ్ బాస్.. చించేశాడు

- అల్లు అరవింద్ రివ్యూ

02

# రేవంతన్న సంక్రాంతి కానుక

### ఉద్యోగులకు రూ. 227 కోట్ల డీఏ.. రైతులకు సన్నవడ్లకు బోనస్ రిలీజ్

### రూ.500 కోట్లు రైతుల ఖాతాల్లోకి.. ఇందిరమ్మ పెండింగ్ బిల్లులు విడుదల

**హైదరాబాద్ మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పండుగ వేళ గుడ్ న్యూస్ చెప్పారు. సీఎం ఆదేశాలతో సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ పౌరసరఫరాల శాఖ బోనస్ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో సన్న రకం వడ్లు పండించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. తాజాగా విడుదల చేసిన 500 కోట్ల రూపాయలతో కలిపి.. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ప్రభుత్వం మొత్తం 1,429 కోట్ల రూపాయల బోనస్ నిధులను విడుదల చేసినట్లయింది. రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత వారి వివరాలను నమోదు చేసుకుని, మద్దతు ధరతో పాటు బోనస్ మొత్తాన్ని కూడా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నారు. పండుగ సమయంలో చేతికి డబ్బులు అందనుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

#### ఉద్యోగులకు డిఏ కానుక

ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వ సారథులని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి సంక్రాంతి పండుగ వేళ శుభవార్త చెప్పారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ. 227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి అంటూ సీఎం పండుగ కానుక చెప్పేశారు.

### ఇందిరమ్మ బిల్లులు రిలీజ్

పండుగ వేళ ఇందిరమ్మ పెండింగ్ బిల్లులను జిల్లాల కలెక్టర్లు రిలీజ్ చేశారు. పెండింగ్ బిల్లులు రిలీజ్ చేయాలని సీఎం ఆదేశించడంతో సోమవారం ఒక్క ఖమ్మం జిల్లాలోనే రూ12కోట్ల బిల్లులు రిలీజ్ చేయగా, ఇతర జిల్లాల్లోనూ ఎల్ -3 బిల్లులు రిలీజ్ చేశారు. పండుగ వేళ వివిధ వర్గాలకు ఎంతమేర వీలయితే అంతమేర ప్రభుత్వపరంగా కానుకలు ఇవ్వాలని సీఎం డిసైడ్ అయ్యారు. గత ఏడాది సంక్రాంతి సందర్భంగా రైతుభరోసాపై నిర్ణయం తీసుకున్నారు.

# జిల్లాలు పునర్వ్యవస్థీకరిస్తాం

### త్వరలో కమిషన్ ఏర్పాటు చేస్తాం

- నియోజకవర్గాల పునర్విభజన తరహాలో జిల్లాల్లో శాస్త్రీయత
- ప్రతిపాదనలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన
- కమిషన్ ఏర్పాటుపై ముందే చెప్పిన మహా

**హైదరాబాద్, మహా :** తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. టీజీఓ (తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### ముందే చెప్పిన మహా

జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, త్వరలో కమిషన్ ఏర్పాటుచేయనున్నదని మహా పత్రిక ముందుగానే చెప్పిన విషయం విదితమే. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదే అంశాన్ని పునరుద్ఘాటించారు. వరంగల్, హన్మకొండ జిల్లాలు ఏకం కాబోతున్నాయని, వరంగల్ నగరమంతా ఒకే జిల్లాగా మార్చే ప్రతిపాదన ఉందని, మహా పత్రిక ముందే చెప్పగా సీఎం సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తర్వాత జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశంపై కమిషన్ ఏర్పాటుచేయనుండగా, ఆరు నుండి 9మాసాల్లో వీటిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

### కరూర్ తొక్కిసలాటతో టీవీకేకు సంబంధం లేదు

#### సీబీఐకి చెప్పిన విజయ్

**ఢిల్లీ:** కరూర్ తొక్కిసలాట ఘటనతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తమిళ వెట్రి కళగంఅధ్యక్షుడు, ప్రముఖ సినీ నటుడు విజయ్ సీబీఐ కి చెప్పినట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై దర్యాప్తులో భాగంగా సీబీఐ ముందు విజయ్ సోమవారం నాడు హాజరయ్యారు. సుమారు ఆరు గంటల సేపు విచారణ సాగింది. పొంగల్ తర్వాత మరోసారి విజయ్‌ను సీబీఐ ప్రశ్నించే అవకాశం ఉంది. తొక్కిసలాట ఘటనతో టీవీకేకు సంబంధం లేదని, పరిస్థితి చేయిదాటకూడదనే ఉద్దేశంతోనే తాను అక్కడి నుంచి వెళ్లిపోయాయని విచారణలో సీబీఐకి విజయ్ చెప్పినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. పార్టీ కార్యకర్తలు సైతం ఇంతకుముందు సీబీఐ ప్రశ్నించినప్పుడు ఇదే సమాధానం ఇచ్చారు. కాగా, విజయ్‌ను ప్రశ్నించడం పూర్తి కాలేదని, పొంగల్ సందర్భంగా విరామం ఇవ్వాలని ఆయన కోరారని సీబీఐ వర్గాలు తెలిపాయి. అందువల్ల మంగళవారం విచారణ లేదని, పండుగ తర్వాత మరోసారి విచారణకు రావాల్సిందిగా పిలిచే అవకాశం ఉందని పేర్కొన్నాయి.

### ఆదిలాబాద్ మునిసిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- సన్నాహక సమావేశంలో కంది శ్రీనివాసరెడ్డి
- రేవంతన్న బస్తీబాట పేరుతో పాదయాత్ర
- కాంగ్రెస్ ను గెలిపిస్తే పట్టణానికి మహర్దశ

**ఆదిలాబాద్, మహా :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆదిలాబాద్ పుర పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ

మిగతా 2లో

### సివిల్ సూట్ ద్వారా న్యాయ పోరాటం

- నల్లమల సాగర్‌పై వ్యూహం మార్చిన తెలంగాణ
- రిట్ పిటిషన్ ఉపసంహరణ

02



### రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు అమలు

- పేదల, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు
- అక్రమార్కుల భరతం పడతాం కబ్జాలపై ఉక్కుపాదం
- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత భవనాల నిర్మాణం
- ఐదేళ్లపాటు నిర్వహణ కూడా భవన నిర్మాణ దారులదే
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

02

### మునిసిపాలిటీలతోనే జైత్రయాత్ర

- జిల్లాలను ముట్టుకుంటే అగ్గిపుట్టిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

## బాస్ ఈజ్ బాస్..
# చించేశాడు
### అల్లు అరవింద్ రివ్యూ

**మహా:** మన శంకర వరప్రసాద్ గారు సినిమాకు నిర్మాత అల్లు అరవింద్ తనదైన రీతిలో రివ్యూ ఇచ్చాడు. సినిమాను వీక్షించిన అల్లు అరవింద్ మాట్లాడుతూ.. 'సినిమా చూసి వస్తుంటే ఆ ఎగ్జైట్ మెంట్.. బాస్ .. చించేశాడు. బాస్ ఈజ్ బాస్. ఆ రౌడీ అల్లు, ఆ ఘరానా మొగుడు సినిమాలు చూసినట్లు అనిపించింది. చాలా బావుంది. వింటేజ్ డ్యాన్స్ అదిరిపోయింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో సహా వింటేజ్ తీసుకొచ్చేసరికి డైరెక్టర్ ఏం ఆలోచించాడులే అనిపించింది. ఎక్సలెంట్. వెంకీ ఎంట్రీ, కాంబినేషన్ నెక్స్ట్ లెవెల్. పైసా వసూల్.. ఫుల్ ఎగ్జైట్ మెంట్ తో బయటకు వస్తారు' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం అల్లు అరవింద్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## నేనే వెనెజువెలా
# అధ్యక్షుడిని
### .. ట్రంప్ సంచలన పోస్టు

**మహా:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన పోస్ట్ చేశారు. నేనే వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిని అని ప్రకటించుకున్నారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌మీడియాలో ఒక పోస్టు పెట్టారు. అందులో ఓ స్క్రీన్‌షాట్‌ను పోస్టు చేశారు. వికీపీడియా పేజిని పోలినట్లుగా ఉన్న ఎడిటెడ్ ఫొటోను ట్రంప్ పోస్టు చేశారు. అందులో డోనాల్డ్ ట్రంప్ ఫొటో కింద వెనెజువెలా యాక్టింగ్ ప్రెసిడెంట్ అని రాసి ఉంది. ఈ ఏడాది జనవరి నుంచి ఆయన తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినట్లుగా ఉంది. ఈ ఫొటో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఏడాది మొదట్లో వెనెజువెలాపై అమెరికా సైన్యం దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడు మదురో, ఆమె సతీమణిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సైనిక చర్య అనంతరం వెనెజువెలాలో సేఫ్‌గా ఉండేంత వరకు తామే ప్రభుత్వాన్ని నడిపిస్తామని ట్రంప్ ప్రకటించారు. కానీ ఆ తర్వాత వెనక్కి తగ్గారు. దీంతో వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న డెల్సీ రెడ్రిగ్జో యాక్టింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆమె తమకు నచ్చినట్లుగా వ్యవహరించాలని.. లేదంటే మదురో కంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అప్పట్లో ట్రంప్ హెచ్చరించారు. అమెరికా, వెనెజువెలా ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ చేసిన ఈ పోస్టు రాజకీయంగా సంచలనంగా మారింది.

# ఆటోమేటిక్ ట్రాఫిక్ చలాన్లు ఇవ్వండి

**హైదరాబాద్, మహా :** తెలంగాణ ప్రభుత్వం రోడ్డు భద్రతను అత్యంత తీవ్రమైన సమస్యగా గుర్తించి 'అరైవ్ అలైవ్' అనే రాష్ట్రవ్యాప్త అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..పోలీస్ శాఖ చేపట్టిన రోడ్డు ప్రమాదాల నివారణ ప్రణాళికలను చూసి అభినందించారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలు ఒక యుద్ధం కంటే ఎక్కువగా ప్రాణాలు తీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు ఒక జాతీయ సమస్యగా మారిందన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఓ రోడ్డు ప్రమాదం జరుగుతోందని, ప్రతి మూడు నిమిషాలకు ఒక ప్రాణం పోతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రముఖులు కూడా తమ బిడ్డలను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతున్నారని, ఇది సమాజానికి తీవ్రమైన నష్టమని సీఎం చెప్పుకొచ్చారు. విద్యార్థి దశలోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ శాఖ బలోపేతం, ఆధునిక విధానాలు పోలీస్ శాఖను సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బలోపేతం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు.

**డిస్కౌంట్లు వద్దు**

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు సైబర్ క్రైమ్, డ్రగ్స్, హత్యల కంటే పెద్ద సమస్యగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ వ్యవస్థను ఆరో వేలుగా మార్చాలని, సాంకేతిక నైపుణ్యం ఉపయోగించి బలోపేతం చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలాన్లు ఆటోమేటిక్‌గా వాహనదారుడి బ్యాంక్ ఖాతా నుంచి కట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చలాన్లపై డిస్కౌంట్లు వద్దన్నారు. ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేసి సిగ్నల్, ట్రాఫిక్ వ్యవస్థపై అవగాహన పెంచాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# మునిసిపాలిటీలతోనే జైత్రయాత్ర

- జిల్లాలను ముట్టుకుంటే అగ్గిపుట్టిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మహబూబ్‌నగర్, మహా:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో అన్ని పట్టణాలు అభివృద్ధి చేశామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం కుంటుపడేసిందని ఆరోపించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ అభివృద్ధి జరగలేదని, పంచాయతీలకు ట్యాంకర్లలో నీరు, ట్రాక్టర్లలో డీజిల్ కూడా లేకుండా పోయిందని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో 40 సీట్లు వచ్చిన బీఆర్ఎస్‌కు మున్సిపల్ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. రూ.73 వేల కోట్లతో రైతుబంధు పథకం తెచ్చిన ఘనత కేసీఆర్‌దేనని, కాంగ్రెస్ గత పథకాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 'బంగారం ఇచ్చే బ్యాచ్ కాదు, పుస్తెలు తాడు దోచే రకం' అని తీవ్రంగా విమర్శించారు. రెండేళ్లలో ఎవరికీ న్యాయం జరగలేదని అన్నారు. వనపర్తి, గద్వాల, నారాయణపేట జిల్లాలను తొలగిస్తామని ఓ మంత్రి చెబుతున్నారని, జిల్లాలను ముట్టుకుంటే అగ్గిపుట్టిస్తామని హెచ్చరించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేసి 90 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిన 10 శాతం చేయడం కాంగ్రెస్‌కు చేతకావడం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, కొడంగల్‌తో పాటు పాలమూరులో అన్ని స్థానాల్లో కాంగ్రెస్‌ను పండపెట్టి తొక్కి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, అన్ని వర్గాల్లో ఆనందం నిండాలంటే బీఆర్ఎస్ మళ్లీ రావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికలతోనే జైత్రయాత్ర కొనసాగాలని కేటీఆర్ అన్నారు.

# సివిల్ సూట్ ద్వారా న్యాయ పోరాటం

- నల్లమల సాగర్‌పై వ్యూహం మార్చిన తెలంగాణ
- రిట్ పిటిషన్ ఉపసంహరణ



**ఢిల్లీ. మహా:** పోలవరం నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. చట్టపరమైన సాంకేతిక కారణాల దృష్ట్యా తన పిటిషన్‌ను తెలంగాణా సర్కార్ ఉపసంహరించుకుంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

**రిట్ పిటిషన్‌తో ఉపయోగం ఉండదు: సీజేఐ**

తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి.

**అది ముగియని కథే - హరీష్ రావు విమర్శలు**

'ఈ మాత్రం విషయం మీ న్యాయవాది, మీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి తెలియదా?. ఈ మాత్రం దానికి నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా వెళ్లాలా?' అంటూ ఎద్దేవా హరీష్ చేశారు. ముఖ్యమంత్రిగా ఉంటూ తెలంగాణ నీటి హక్కులను ఏపీకి దారాదత్తం చేస్తూ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. రిట్ ఉపసంహరించుకొని, సివిల్ సూట్ ఫైల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమే అని హరీష్‌రావు విమర్శించారు. ఏపీ, తెలంగాణతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథే అని మాజీ మంత్రి అన్నారు.

## ఆదిలాబాద్ మునిసిపాలిటీపై
# కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ కాంగ్రెస్ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. రేవంతన్న బస్తీ బాట పేరుతో పాదయాత్ర చేయాలని నిర్ణయించిన కంది శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మంగళవారం నుండి బస్తీబాటలో భాగంగా ఆయా వార్డులలో పాదయాత్ర చేయనున్నట్టు కంది శ్రీనివాస రెడ్డి వివరించారు. అన్ని వార్డులు కవర్ అయ్యేలా ప్రణాళిక తయారు చేసినట్టు తెలిపారు. పాదయాత్ర ద్వారా పట్టణ ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు పట్టణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని వివరిస్తామన్నారు. మునిసిపాలిటీలో, స్థానికంగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల అభివృద్ధి జరగడం లేదని, ఇక్కడి సమస్యలను సీఎం, మంత్రులకు వివరించాలంటే పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ మునిసిపాలిటీలో తప్పక గెలవాలన్నారు.

**కలిసికట్టుగా పనిచేద్దాం.. కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం**

ఆదిలాబాద్ మున్సిపల్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడించడమే లక్ష్యంగా అంతా కలిసికట్టుగా కృషి చేయాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో పట్టణ పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. వార్డుల్లో గెలిచే సత్తా ఉన్నవారికి ఆందోళన అక్కర్లేదన్నారు. పార్టీ టికెట్ ఇంటికి వెతుక్కుంటూ వస్తుందన్నారు. ఆశావహులు ఎందరున్నా టికెట్ సాధించిన పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కష్టపడి పని చేయాలన్నారు. మొత్తం 49 వార్డుల్లో 35కు పైగా సాధించేందుకు ప్రయత్నించాలన్నారు. అందరూ ఒక్కతాటిపై కలిసి పనిచేస్తే ఇది సుసాధ్యమన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ పీఠాన్ని హస్తగతం చేసుకోవాలన్న మనందరి ఆశ ఆశయం నెరవేరుతుందన్నారు.అంతా కలిసి ప్రత్యర్థి పార్టీలను ఓడించాలన్నారు. అభ్యర్థుల ఎంపికపై పూర్తి స్థాయిలో సర్వే జరుతుందన్నారు. గెలిచే సత్తా ఉన్నవారికి తప్పక టికెట్ దక్కుతుందన్నారు.ఎవరికి టికెట్ దక్కినా మిగతా వారు నిరుత్సాహం చెందక పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. మనందరి లక్ష్యం ఒక్కటేనని అది మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని ఆధిపత్యం కనబరిచి పుర పీఠాన్ని దక్కించుకోవడమే అన్నారు.ఈ సన్నాహక సమావేశంలో మాజీ ఎంపీ సోయం బాపూరావ్, మాజీ డీసీసీబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగం బరావ్ పాటిల్, భోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, లోక ప్రవీణ్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహిర్ రంజాని, మాజీ కౌన్సిలర్లు చందా సర్సింగ్, బండారి సతీష్, రాంకుమార్, ఆవులు వెంకన్న, కలాల శ్రీనివాస్, ఇమ్రాన్ , రాంకుమార్, లక్ష్మన్ , భూమన్న, గుడిపెల్లి నగేష్, కొండా గంగాధర్,మునిగేల నర్సింగ్, మునిగేల విట్టల్, రఫిక్, ఎల్టీ భోజరెడ్డి, బండి దేవిదాస్ చారి,సుధాకర్ గౌడ్, చరణ్ గౌడ్, రంగినేనిశాంతన్ రావు మంచికట్ల ఆశమ్మ, శ్రీలేఖ, దేశెట్టి ప్రభావతి, అన్నపూర్ణ, జోతి, షబానా, సోనియా మంథని,లత, జుబేదా తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత విషయంలో రాజీపడొద్దు
### అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న 22 వస్తువులతో కూడిన కిట్ కు సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం ముఖ్యమంత్రి నివాసంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల విద్యార్థులకు అందించే వస్తువులకు సంబంధించి సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ పై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు కిట్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల విషయంలో ఖర్చుకు వెనకాడొద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని తెలిపారు. యూనిఫామ్ తో పాటు 21 వస్తువులతో కూడిన కిట్ ను విద్యార్థులకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. స్కూల్ బెల్ట్, టై, షూస్, స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర వస్తువులను అందించేందుకు అవసరమైన ప్రొక్యూర్మెంట్ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సిఎం సెక్రటరీ వేముల శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో బాబు సంక్రాంతి
### నారావారిపల్లిలో.. జోష్

**చిత్తూరు, మహా:** సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఆయన స్వగ్రామం నారావారిపల్లికి చేరుకున్నారు. రాజధాని అమరావతి నుంచి హెలికాప్టర్‌లో ఆయన స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు జిల్లా ఉన్నతాధికారులతోపాటు స్థానిక నేతలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఇక ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఈ రోజు ఉదయమే సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ఈ గ్రామానికి చేరుకున్నారు. అలాగే నందమూరి బాలకృష్ణ ఫ్యామిలీ సైతం ఇప్పటికే నారావారిపల్లికి విచ్చేసింది. నందమూరి రామకృష్ణ, బాలకృష్ణ చిన్న అల్లుడు, విశాఖ ఎంపీ ఎం.భరత్ సైతం నారావారిపల్లికి చేరుకున్నారు. నారా, నందమూరి ఫ్యామిలీలు చేరుకోవడంతో.. సీఎం స్వగ్రామానికి కొత్త శోభ వచ్చింది. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆయన స్వగ్రామంతోపాటు పరిసర గ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి ఏటా సంక్రాంతి పండగను నారా, నందమూరి ఫ్యామిలీలు ఈ నారావారిపల్లిలో జరుపుకోవడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ పండగ సందర్భంగా గ్రామ దేవత నాగాలమ్మను ఈ ఇరు కుటుంబాలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అలాగే తల్లిదండ్రుల సమాధులను సైతం చంద్రబాబు సందర్శించుకొని వారికి ఘన నివాళులు అర్పిస్తుంటారు.

# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు అమలు

- పేదల, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు
- అక్రమార్కుల భరతం పడతాం కబ్జాలపై ఉక్కుపాదం
- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత భవనాల నిర్మాణం
- ఐదేళ్ల పాటు నిర్వహణ కూడా భవన నిర్మాణ దారులదే
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మహా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలంలో ఎస్ఎస్ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సోమవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యం, పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాలలో సమీకృత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి - నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని జూన్ నాటికి ఈ భవనాన్ని ప్రారంభించుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్స్ తోనే ఈ 12 సమీకృత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేగాక సమీకృత భవనాలను నిర్మించే సంస్థలే కనీసం ఐదేళ్లపాటు వాటిని నిర్వహించాలన్న నిబంధన కూడా పొందుపరిచామని తెలిపారు.

ఇక్కడ కొత్తగా పెళ్లయి రిజిస్ట్రేషన్ కు వచ్చే జంటలు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు సకల సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా - సేవా కేంద్రంగా చూస్తోందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేకూర్చాలనే ఆలోచన కాకుండా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వివిధ సంస్కరణలు తెచ్చామని మంత్రి తెలిపారు. పేదలకు గతంలో ఇచ్చిన భూములతోపాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒక వేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర కోసం భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని, ప్రజలు ఈ జాతరకు రావాలని మంత్రి పొంగులేటి కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి రాజీవ్ గాంధీ హనుమంత్, ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్న డిఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పతంగుల పండగకు సర్వం సిద్ధం

- కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ కు పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లు పూర్తి
- సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న హాట్ ఎయిర్ బలూన్ అండ్ డ్రోన్ ఫెస్టివల్
- పరేడ్ గ్రౌండ్స్ లో హాట్ ఎయిర్ బలూన్ ఫెస్టివల్
- గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ షో

**హైదరాబాద్, మహా:** సికింద్రాబాద్ పరేడ్ మైదానం సంక్రాంతి శోభను సంతరించుకుంది. అంతర్జాతీయ పతంగులు, మిఠాయిల పండగను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఉత్సవాలను మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 13 నుంచి ఈ నెల 15 వరకు ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఈ సరదాల సంక్రాంతి ఉత్సవాల్లో ప్రజలకు కావల్సిన వినోదం సహా పసందైన రుచులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన 55 నేషనల్ కైట్ ఫ్లయర్స్ పాల్గొననున్నారు. సాధారణ గాలిపటాల కన్నా భారీ పరిమాణంలోఉన్న వివిధ ఆకృతుల్లో తయారు చేసిన పతంగులు ఎగురవేయనున్నారు. రాత్రి వేళ ఎగిరే పతంగులు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. పతంగుల పండగతో పాటు కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో స్వీట్ ఫెస్టివల్ ను కూడా నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంప్రదాయ వంటలు, పంజాబ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, కేరళ, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు తమ ఇంట్లోనే తయారు చేసిన పలు రకాల స్వీట్లను ఫుడ్ కోర్టులోని 60 స్టాళ్లలో ప్రదర్శించి, విక్రయించనున్నారు. చేనేత, హస్తకళల 100 స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేశారు. భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చనున్నాయి. హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచే విధంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అదేశించారు. సందర్శకులకు ఎలాంటి లోటు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యారికేడింగ్, పరిశుభ్రత, ట్రాఫిక్, అగ్నిమాపక వ్యవస్థ, బందోబస్తు, మంచినీటి సరఫరా, వైద్యసేవలు అందివ్వాలని చెప్పారు. హైడ్రా పునరుద్ధరించిన చెరువుల వద్ద కూడా ఈసారి పతంగులను ఎగరవేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇలాంటి ఉత్సవాల ద్వారా పర్యాటకులను ఆకర్షించడంతోపాటు పర్యాటకంగా నగరం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. నగర ప్రజ

# త్వరలో మెడికల్ కళాశాల వద్ద 550 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభం

- నియోజకవర్గ ప్రజలకు 100% వైద్యం ప్రభుత్వ ఆసుపత్రులలోనే అందించాలి...
- వైద్యంతోపాటు పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలి....
- పారిశుధ్య కార్మికుల ముగ్గుల పోటి విజేతలకు
- నగదు బహుమతులు అంద చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కూచికుల రాజేష్ రెడ్డి...

**మహా నాగర్ కర్నూలు :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సోమవారం నాడు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పలు వార్డులలో పారిశుద్ధ్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు.ఆస్పత్రి ఆవరణ చుట్టు శుభ్రత ఉంచుతూ నియోజకవర్గ ప్రజలకు ఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు వైద్యంతో పాటు పారిశుధ్యం 100% శుభ్రత ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని ఆయన సూచించారు. ఈ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి వైద్య ఆరోగ్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు.ప్రభుత్వ ఆసుపత్రుల నెట్ వర్క్ సేవలను వైద్యులు మెరుగ్గా ఉపయోగించుకొని ఈ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అధిక మొత్తంలో అందించాలని సూచించారు. ఒకవైపు ఆరోగ్యం మరొకవైపు పారిశుధ్యం,శుభ్రత పాటింపులో నిర్లక్ష్యం వహించరాదనిసూచించారు. త్వరలో మెడికల్ కళాశాల వద్ద 550 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభం చేస్తామని అన్నారు.డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు ప్రథమ స్థాయిలో నిలిచిన వారికి 8వేల నగదు,ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి 6వేల నగదు మూడో స్థానంలో నిలిచిన వారికి 4వేల స్థానంలో నిలిచిన వారికి 2వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు , ఆర్టీఏ మెంబెర్ గోపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, జక్కరాజ్ కుమార్ డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వి.శేఖర్,రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రవిశంకర్,డాక్టర్ హనుమంతరావు,డాక్టర్ రోహిత్, డాక్టర్ అజీమ్, డాక్టర్ సూర్యనారాయణ,డాక్టర్ కోటేశ్వర్ ,నర్సింగ్ సూపర్డెంట్ మంజుల హెడ్ నర్సులు పద్మ,నర్సింగ్ అధికారి ఎం.ఆనంద్,రూపా ,రాణి, జానకి దేవి, జ్ఞానేశ్వరి, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి, ఆసుపత్రి వైద్యులు, సానిటరీ పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనాధలుగా మారిన ముగ్గురు చిన్నారులు

## అక్కున చేర్చుకున్న మేడ్చల్ జిల్లా కోర్ట్

**కుషాయిగూడ, మహా:** అనాధలుగా మారిన ముగ్గురు చిన్నారులను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చేరదీసింది మేడ్చల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలతో వారిని జిల్లా సి డబ్ల్యూ సి అధికారులకు అప్పగించి వారి బాగోగులు చూసుకోవాలని సూచించింది నేర చరిత కలిగిన తండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండగా పిల్లల్ని చూసుకోవలసిన తల్లి పిల్లల్ని వదిలేసి వెళ్లిపోయింది అనాధలుగా మారిన చిన్నారులను చేరదీసిన స్థానికులు ఓ న్యాయవాది సాయంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి పిల్లలకు ఆశ్రయం కల్పించారు ఈ విషయంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు అనాధ పిల్లలు దిక్కులేని అభాగ్యులు ఎవరైనా ఉంటే సమీప పోలీస్ స్టేషన్లో గాని న్యాయ సేవాధికార సంస్థలో గాని సమాచార ఇచ్చినట్లయితే వారికి న్యాయం చేస్తామన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోర్టు పరిధిలో చోటుచేసుకున్న ఓ హత్యాయత్నం కేసులో తండ్రి జైలు పాలు అవడంతో ముగ్గురు మైనర్ పిల్లలు జీవితం అంధకారంలోకి వెళ్ళింది ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు ఈ ముగ్గురు చిన్నారులను చూసుకోవలసిన తల్లి వారిని వదిలేసి వెళ్లిపోవడంతో వారు పూర్తిగా అనాధలుగా మారారు పిల్లల దీనస్థితిని గమనించిన న్యాయవాది గోపాల్ రెడ్డి ఈ విషయాన్ని మల్కాజిగిరి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. పిల్లల పరిస్థితిని తెలుసుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్ మానవీయంగా స్పందించారు వెంటనే మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ఈ బాధ్యతను అప్పగించారు న్యాయ సేవా అధికార సంస్థ అధికారులు స్పందించి ముగ్గురు మైనర్ పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సిడబ్ల్యూసి కి తరలించారు ప్రస్తుతం ఆ పిల్లలు సిడబ్ల్యూసి సంరక్షణంలో సురక్షితంగా ఉన్నారని వారి బాగోగులు చదువు ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ తీసుకుంటామని అధికారులు తెలిపారు ఈ ఘటనపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ చట్టం శిక్ష విధించడానికి కాదు అవసరంలో ఉన్న వారిని కాపాడడానికి ఉంది ఈ పిల్లలకు పూర్తి న్యాయం భద్రత కల్పిస్తాము అని స్పష్టం చేశారు సమాజం న్యాయవ్యవస్థ కలిసి స్పందిస్తే అనాధలైన చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని ఈ సంఘటన మరోసారి నిరూపించింది.

# తెలంగాణా హక్కులను కాపాడుకోవడంలో తగ్గేదేలే

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఢిల్లీ, మహా:** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరంనల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాల్ చేస్తూ తెలంగాణా ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు లో సూట్ దాఖలు చేయబోతున్నామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం చేసిన మార్గదర్శనంకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం తరపున సూట్ వేయలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రిట్ పిటిషన్ కంటే సూట్ ద్వారానే గోదావరి జలాలపై అంతర్ రాష్ట్రలతో సమగ్ర విచారణకు ఆస్కారం ఉంటుందన్న సుప్రీంకోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సూట్ వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పోలవరంనల్లమల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రభుత్వం సుప్రీంకోర్టు లో దాఖలు పరిచిన రిట్ పిటిషన్ పై సోమవారం జరిగిన వాదనలకు ఆయన స్వయంగా హాజరయ్యారు. అనంతరం సుప్రీంకోర్టు వెలుపల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంతర్ రాష్ట్రజల నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నందున తెలంగాణాకు చెందాల్సిన న్యాయమైన నీటి వాటాను కాపాడుకోవడంలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణాకు చెందాల్సిన ప్రతీ నీటి బొట్టును పరిరక్షించుకోవడమే రాష్ట్ర ప్రభుత్వం ముందున్న కర్తవ్యమని,తెలంగాణా హక్కులను కాపాడుకోవడంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. గోదావరి జలాశయాలలో అంతర్ రాష్ట్రల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవడంతో పాటు తెలంగాణా రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్ల కుండా సమగ్రమైన సమాచారంతో తెలంగాణా రాష్ట్రం తరపున వాదిస్తున్న సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ సంఘ్వి కోర్టు సూచనలకు అనుగుణంగా సూట్ దాఖలు చేయ బోతున్నట్లు ఆయన చెప్పారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన సూచనలకు అనుగుణంగానే రిట్ పిటిషన్ ను ఊపసంహరించుకున్నామని వెంటనే సూట్ దాఖలు చేయనున్నట్లు ఆయన వివరించారు.

# పేద ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తా..

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**మహా నాగర్ కర్నూల్ :** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రహదారి పనులను ఆయన ప్రారంభించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిని సుందరంగా తీర్చిదిద్దరుకు తన వంతు కృషి చేస్తానని అందుకు ఆర్యవైశ్యుల సహాయ సహకారాలు కావాలని కోరారు. రహదారి నిర్మాణాలతో వివిధ ప్రవేట్ కంపెనీలు కూడా జిల్లా కేంద్రంలో నెలకొల్పే అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు తాను కృషి చేస్తున్నానని తన ఐదు సంవత్సరాల పదవీకాలంలో నియోజకవర్గాన్ని విద్యాహబ్ గా తీర్చిదిద్దుతానన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వాసా ఈశ్వరయ్య తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు సేవా సంస్థల నిర్వాహకులు మరియు మాజీ కౌన్సిలర్స్ ,నాయకులు పాల్గొన్నారు..

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**సూర్యాపేట జిల్లా మహా:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన,పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన,మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరిగిందని,ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు,ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన,పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్స్ లు, ఎన్నికల సామాగ్రి ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా ..

## ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ను నిలదీసిన మాజీ కౌన్సిలర్ కాసుల రవీందర్ గౌడ్

**కుషాయిగూడ, మహా:** కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి పరిధిలో కుషాయిగూడ డివిజన్ సాయి కృష్ణ నగర్ కాలనీ దొంగ డాక్యుమెంట్లు సృష్టించి బై నెంబర్లతో రాత్రికి రాత్రే సర్వే నెంబర్ 174 175 176 లలో అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్ శ్రీహరిని ప్రజావాణిలో కుషాయిగూడ కు చెందిన మాజీ కౌన్సిలర్ కాసుల రవీందర్ గౌడ్. నిలదీశారు సోమవారం ప్రజావాణిలో కుషాయిగూడ డివిజన్ కు చెందిన కాసుల రవీందర్ గౌడ్ ప్రజావాణిలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంపై నిప్పులు చెరిగారు పీకల దాకా అవినీతిలో కూరుకుపోయారని అక్రమ అక్రమ నిర్మాణదారులకు వంద పాడుతున్నారని లంచాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ పరిధిలో నాగార్జున నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 3 లో 5 అంతస్తుల భవనం కడితే రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణం జరిపిన మున్సిపల్ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫిర్యాదు చేసిన పిటిషన్ కాపీని అక్రమ నిర్మాణదారులకు చేర వేస్తున్నారని విమర్శించారు కాసుల రవీందర్ గౌడ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతోనే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఆగమేఘాలపై వెళ్లి కుషాయిగూడ డివిజన్లో సాయి కృష్ణ నగర్ కాలనీలో సాయి కృష్ణనగర్ కాలనీ లో షాపింగ్ కాంప్లెక్స్ కు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు అట్టి స్థలము 420 చదరపు గజాల స్థలం ప్రజా అవసరాల కోసం షాపింగ్ కాంప్లెక్స్ కు ఉంటదని మున్సిపల్ అధికారులు తెలిపారు అక్రమ నిర్మాణం కాకుండా అట్టి స్థలంలో బోర్డులు ఏర్పాటు చేసి ప్రజా అవసరాల రీత్యా ప్రజలకే ఉంటుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి మీడియాకు వెల్లడించారు. అక్రమ నిర్మాణదారులపై ప్రజా అవసరాల రీత్యా ఎవరైనా ప్రజా ఆస్తులను కబ్జా చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి హెచ్చరించారు. సాయి కృష్ణ నగర్ కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు మాజీ కౌన్సిలర్ కాసుల రవీందర్ గౌడ్కు కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట తొలి శాసనసభ్యుడు, అమరజీవి కామ్రేడ్ ఉప్పల మల్పూర్

# 26వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**సూర్యాపేట జిల్లా మహా:** సూర్యాపేట జిల్లా, మోతె మండలం, సిరికొండ గ్రామంలో అత్యంత పేద హరిజన కుటుంబంలో ఉప్పల మల్లయ్యలచ్చమ్మ దంపతులకు 1928 సెప్టెంబర్,8వ ఉప్పల మల్పూర్ జన్మించారు. తన తండ్రి మల్లయ్య చర్మకార వృత్తి (చెప్పులు కుట్టే వృత్తి)ని నమ్ముకున్న తన తండ్రి ఎదుర్కొంటున్న సామాజిక అవమానాలను,ఆర్థిక సమస్యలను తాను అనుభవిస్తూ బాల్యాన్ని ఈదాడు.మల్పూర్ చదువుకోవాలన్న ఆశ నెరవేరక 4వ తరగతిలోని చదువు ఆగిపోయింది. తాత, తండ్రి లాగే మల్పూర్కి కులవృత్తి శరణమైంది. కుటుంబాన్ని పోషించుకునేందుకు మల్పూర్ చెప్పులు కుట్టే పనిలోకి దిగిపోయారు.మల్పూర్ బాల్యపు ఛాయలు విడని రోజుల్లోనే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం రాజుకుంది. బాల మల్పూర్ బాలల సంఘంలో చేరిపోయారు.వయస్సుతో పాటు అవగాహన పెంచుకుంటూ యుక్తవయస్సు వచ్చే సమయానికి సాయుధ దళంలో చేరి పోరాటకాలంలో మల్పూర్కు కా.భీంరెడ్డి నర్సింహారెడ్డి, కా.బొమ్మగాని ధర్మభిక్షం, కా.మద్దికాయల ఓంకార్,కా.దొడ్డ నర్సయ్య కా.నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, కా.మాకల వెంకట్రాం రెడ్డి నాయకులు పరిచయం కావడంతో, వారి సహచర్యంతో కమ్యూనిస్టుగా రాటుదేలాడు. సాయుధ పోరాట కాలంలో అత్యంత ధైర్య సాహసాలతో ప్రజలతరపున నిరంకుశ నైజాం పాలనపై, తర్వాత కరుడుకట్టిన నెహ్రూ సేనలపై 1946వ సం.ము నుండి 1951వ సం. వరకు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఆ పోరాట క్రమంలో 1948వ సం.ములో సూర్యాపేట సమీపంలో చందుపట్ల గ్రామంలో పోలీసులకు చిక్కి చిత్రహింసల పాలయ్యాడు.తెలంగాణలో తమకు చిక్కిన మల్పూరు వాటి పాలకులు ఈ ప్రాంతానికే దూరంగా రాజమండ్రి జైలుకు తరలించారు. క్రూర నిర్బంధాన్ని చవిచూపించాలని మల్పూర్ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తే ఆయన జైలునే విద్యాలయంగా మల్చుకున్నారు.నిత్య అధ్యయనం, చర్చలతో సైద్ధాంతికంగా రాటుదేలాడు.పోరాట విరమణ తర్వాత 1951వ సం.ములో సాటి కామ్రేడ్స్ తోపాటు జైలు నుండి విడుదలై తన కార్యక్షేత్రానికి చేరుకున్నాడు. 1952వ స.ము ఎన్నికల నాటికి సూర్యాపేట నియోజక వర్గంలో ప్రజాభిప్రాయం చూరగొన్న నాయకుడైనాడు.ఆ ఎన్నికల నాటికి కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉండడంతో పీపుల్స్ డెమోక్రటికి ఫ్రంట్ పేరున పోటీ చేయాలని నిర్ణయించిన పార్టీ అతి సహజంగానే మల్పూర్ను సూర్యాపేట మంచి ఎమ్మెల్యేగా పోటీకి నిలిపింది. కనీసం నామినేషన్ కు కూడా డబ్బులు లేని మల్పూరు ప్రజలే ఎన్నికల ఖర్చు సమకూర్చి ఘన విజయం సాధించిపెట్టారు.తర్వాత 1957 ఎన్నికల్లోను ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తరపున భారీ అధిక్యతతో విజయం సాధించారు.మల్పూర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే 1964వ సం.ములో కమ్యూనిస్టు పార్టీలో చీలిక రావడంతో ఆయన మార్క్సిస్టు పార్టీ (సిపిఐ(ఎం)) లో కొనసాగాలని నిర్ణయించుకొని, ప్రజల కోసం మరింత నిబద్ధతతో పని చేయడం ప్రారంభించారు. పార్టీ చీలిన మల్పూర్ ప్రజల ఎడల ఆయన నిబద్ధత చూసి 1976వ సం.ములో సిపిఐ (ఎం) పార్టీ తరపున పోటీ చేసిన మల్పూర్ను మరింత మెజార్టీతో ప్రజలెన్నుకున్నారు. మొత్తం 20 సం.రాల పాటు ఎమ్మెల్యేగా ఉన్న మల్పూర్, ఏనాడు వ్యక్తిగత స్వార్థం కోసం,కుటుంబ ఆర్థిక ఎదుగుదల కోసం ఆలోచించలేదు. వ్యక్తిగత ఎదుగుదలకుఎన్ని అవకాశాలు వచ్చినా ఆశపడకుండా ఆభాగ్యుల పక్షాన వ్యవస్థ మార్పు కోసం విరామం ఎరుగక కృషి చేసిన ధన్యజీవి, మల్పూర్ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా ప్రజల్లోకి వెళ్ళినప్పుడు ఎవ్వరైన కాళ్ళకు చెప్పులు లేకుండా ఉంటే, తన కాలు చెప్పులు వారికి ఇచ్చి తిరిగి ఇంటికి వెళ్ళిన తర్వాత తన చెప్పులు తానే కుట్టుకొని,వేసుకునేవాడంటే మలీనంలేని మల్పూర్ మనస్సు ఏంటో మనం అర్థం చేసుకోవచ్చు. 4సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై పైసా వెనకవేసుకోని ప్రజానాయకుడు మల్పూర్. 1995వ సం.లో సిరికొండ గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికై తన వృత్తిని వదలకుండా చెప్పులు కుట్టుకుంటూ కుటుంబాన్ని సాధుకున్న పచ్చివీడు.1997వ సం.ములో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ(ఎం) పార్టీలో చీలిక వచ్చిన సంక్షోభంలో సిపిఎం బి.ఎన్ రెడ్డి పార్టీ వైపు ఆకర్షితులై అట్టడుగు వర్గాలు,అణగారిన కులాలు, బడుగు,బలహీన వర్గాల వారు అభివృద్ధి కావాలని ఆకాంక్షించి తాను మరణించేత వరకు తాటాకులు పూరిగుడిసెలో,కుక్కిడి నులక మంచంలో జీవిస్తూ,ఆటోల్లో, బస్సుల్లో ప్రయాణం చేస్తూ ఆస్థి అంతస్తులు సంపాదించుకోకుండా తాను మరణించకముందు తన స్వంత ఇంటి స్థలాన్ని సిరికొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు విరాలంగా అందించి తన నిస్వార్థ రాజకీయ జీవితానికి ఆదర్శంగా నిలిచాడు. మనుషులు మరణిస్తారు కానీ చరిత్ర మరణించదు. అందుకే మన్సూర్ చారిత్రక పురుషుడు.మన్సూర్ 1999 జనవరి 13వ తేదిన స్వంత గ్రామంలో సిరికొండ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త విని అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు అభిమానులు,అనుచరులు, సహచరులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు కడసారి చూసి, కన్నీటి విడ్కోలు పలికి అంత్యక్రియలు జరిపి గౌరవించారు. మల్పూర్ మరణానంతరం వారి మొదటి వర్ధంతి సందర్భంగా కా. భీంరెడ్డి నర్సింహా రెడ్డి నాయకత్వంలో సిపిఎం (బిఎన్) పార్టీ ఆధ్వర్యంలో సిరికొండ గ్రామములో బస్టాండ్ సెంటర్ లో స్మారక స్థూపం నిర్మించి, కా.మద్దికాయల ఓంకార్ ఎంపిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. 2016 జనవరి,13వ ఎంపిపిఐ(యు) ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి వరికుప్పల వెంకన్న అధ్యక్షతన సిరికొండ రైతుబిడ్డ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి సహకారముతో 9 వామపక్ష పార్టీల నాయకులను ఆహ్వానించి గ్రామంలో మల్పూర్ విలువెత్తు కాంస్య విగ్రహాన్ని సిరికొండ నడిబొడ్డున ఏర్పాటు చేయడం జరిగింది.మల్పూర్ కుటుంబ సభ్యులు సిరికొండ గ్రామంలో ఇప్పటికి కూలీ పనులు చేసుకుంటూ పూరిగుడిసెలో నివసిస్తున్నారు. తాను, తన కుటుంబం ఆర్థికంగా కష్టాలు అనుభవించినప్పటికి, ప్రజల్లో ఆయన సంపాదించిన అభిమానం, గౌరవం అపారం. అందుకే ఇప్పటికి ఆ ప్రాంత ప్రజలు మల్పూర్ని తమ బిడ్డగా తల్చుకుంటూ వీరునిగా కొలుచుకుంటారు. మల్పూర్ మరణించి నేటికి 26సం.రాలు గడుస్తుంది. గత ప్రభుత్వాలు, పాలకులు, రాజకీయ నాయకులు ఆయన త్యాగాన్ని గుర్తించలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన్సూర్ చరిత్ర పాఠ్యపుస్తకాల్లో ప్రచురించడం హర్షనీయం, మన్సూర్ కుటుంబం ఇప్పటికి సిరికొండ గ్రామంలో పూరిగుడిసెలో జీవిస్తుంది.వారి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరి చేసి, సూర్యాపేట జిల్లా నడిబొడ్డున నల్లాల భావి సెంటర్లో మల్పూర్ విగ్రహం ఏర్పాటు చేసి, సూర్యాపేట జిల్లాకు మన్సూర్ పేరు నామకరణం చేయాలని ఎంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది మహానుభావుని చరిత్ర సూర్యచంద్రులు ఉన్నంత కాలం వారి పేరు మాసిపోకుండా,వారి ఆశయసాధన కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పునరంకితం కావడమే ఆయనకు నిజమైన నివాళి

**- వరికుప్పల వెంకన్న.**
**ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.**

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు




**సూర్యాపేట జిల్లా మహా:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్

## నేడు పట్నానికి ఎమ్మెల్యే రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా మహా:** నేడు రైతులకు వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే రంగారెడ్డి పంపిణీ చేయనున్నారు. రైతు ప్రభుత్వం రైతుల కోసం నేడు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా, నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, లబ్ధిదారులకు వ్యవసాయ పరికరాలు, యంత్రాలు పంపిణి చేయనున్నారు.

## భూభారతి చట్టం-2025తో రైతు సమస్యల పరిష్కారం

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో భూ భారతిని ప్రవేశ పెట్టడం జరిగినది. భూభారతి చట్టం2025 ద్వారా రైతు సమస్యల పరిష్కారం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భూభారతి చట్టం2025 ద్వారా రైతుల, భూ యజమానుల సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుచున్నది. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, నేను జిల్లా అదనపు కలెక్టర్ గా ఆగస్టు 2న బాధ్యతలు స్వీకరించిన తర్వాత, నేను నా స్థాయిలో నా లాగిన్ నుండి సుమారు 4650 భూభారతి ఫైళ్లను పరిష్కరించడం జరిగినదని, ఇంత మొత్తంలో భూభారతి ఫైళ్లను పరిష్కరించినందుకు చాలా సంతృప్తిగా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి తెలిపారు.

# హిమాయత్ నగర్ లో అండర్ డ్రైనేజీ మురుగు కాలువ నిర్మాణ శంకుస్థాపన

**మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**మొయినాబాద్ మహా:** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద 15 కోట్లతో సీసీ రోడ్డు పనులు, హిమాయత్ నగర్ చౌరస్తాలో అండర్ డ్రైనేజీ మురుగు కాలువల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చిలుకూరు దేవాలయం వద్ద బాత్రూమ్ నిర్మాణానికి శంకుస్థాపన, మొయినాబాద్ మండల కేంద్రంలో చందానగర్ నుంచి కావేలి గూడశంషాబాద్ రోడ్డుకు 30 కోట్లతో రోడ్డు వెడల్పు పనుల కార్యక్రమాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల కాలే యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో హిమాయత్ నగర్ గ్రామంలోని ప్రజలు జాతీయ రహదారిపై నిత్యం మురుగు నీరు దీనిపై చిలుకూరు బాలాజీ వెళ్లే భక్తులు వెళ్తుండడంతో స్వయంగా చూసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ దుర్వాసనలో ఎలా ఉంటున్నారని, ఆలోచించి.

అండర్ డ్రైనేజీ నిధులు పనులకు ఆయననే స్వయంగా శంకుస్థాపన చేయడం జరిగింది. హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు పల్లగోల్ల మల్లేష్ యాదవ్, అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించి. మాట్లాడుతూ.. అండర్ డ్రైనేజీ మురుగు కాలువ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందన్నారు. హిమాయత్ నగర్ ప్రజలు, నాయకుల కృషి నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గౌతమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖాజామోహిజ్జుద్దీన్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, పట్నం రాంరెడ్డి, నేరెట్ల రాజు గౌడ్, సలీం, మాల రాజు, వాజీర్, సదానందం గౌడ్, మల్లేష్ యాదవ్, కుశంగల నవీన్, ఫిరంగీ భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో శంషాబాద్ జోన్ ను క్లీన్ అండ్ గ్రీన్ చేద్దాం

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**

**రాజేంద్రనగర్ మహా ;** స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛతాహి సేవ లో గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంయ శంషాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణ లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యం తో ప్రారంభమైన స్వచ్ఛత హీ సేవ 2026' కార్యక్రమని సోమవారం శంషాబాద్ జోన్ కమిషనర్ చంద్రకళ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. స్వచ్ఛత హి సేవ పలు పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. వివేకానందుడు చెప్పినట్లు సేవయే పరమావధి, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సమాజానికి చేసే గొప్ప సేవ అన్నారు. ప్రభుత్వం మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు తన వంతుగా తన ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన పిల్లలు ఆడుకునే పార్కులు మనం నడిచే వీధులు చెత్తాచెదారం లేకుండా చూసుకోవడం మన ప్రాథమిక విధిఅన్నారు. యువజన దినోత్సవం లో యువత అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ జనవరి 11 నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావలసిందే అన్నారు. మన అందరి సహకారంతో క్లీన్ అండ్ గ్రీన్ శంషాద్ జోన్ ఏర్పాటు చేద్దాం. మన ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందాంన్నారు. ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులను అభినందించారు. అందరం కలిసి స్వచ్ఛ భారత లక్ష్యాన్ని సాధిద్దాం అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛతహి సేవ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద బాటలో యువత నడవాలి!

**రంగారెడ్డి జిల్లా మహా:** యువతకు స్ఫూర్తి ప్రదాత, (జాతీయ యువజన దినోత్సవం) స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా, ఆరుట్ల గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, ఆరుట్ల గ్రామ సర్పంచ్ మనిపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వామి వివేకానంద చూపిన బాటలో యువత నడవాలని, యువత స్వామి వివేకానంద చెప్పినట్లు తమ వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజసేవలో ఉండాలని కోరారు. ప్రతి రోజు కొంత సమయాన్ని తన శరీర, మానసిన ఉల్లాసనికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు నూతనగంటి శేఖర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి జానీపాష, గ్రామ గొర్రె మేకల పెంపకదారుల సహకార సంఘం చైర్మన్ చిందం జంగయ్య, జిల్లా నాయకులు కొంగరి వెంకట్ రెడ్డి, మొర్రి ఐలయ్య, ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు పున్నం రాము, మాడ్గుల బాలమణి, మొర్రి పద్మ, లాలగారి మనమ్మ, సతీరి సత్యం, నాయకులు మంకు వినోద్, ముద్దం శ్రీనివాస్, సంతోష్, అచ్చన రవి, తవిటి నర్సింహా, కొత్తపల్లి సాయి గౌడ్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన రాయపోలు సర్పంచ్ మమత

- గ్రామ అభివృద్ధికి సహకరించాలన్న సర్పంచ్
- గ్రామాల అభివృద్ధి తన బాధ్యతన్న ఎమ్మెల్యే

**రంగారెడ్డి జిల్లా మహా:** రాయపోలు గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ మమతా శ్రీశైలం, ఎమ్మెల్యేను కోరారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తొర్రూర్ లోని తన క్యాంపు కార్యాలయంలో కలిసిన, ఇబ్రహీంపట్నం మండలం, రాయపోలు గ్రామ సర్పంచ్ అచ్చన్న మమతా శ్రీశైలం, ఉపసర్పంచ్ గోదాల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంకాల దాసు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తమ గ్రామంలోని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి, గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రంగారెడ్డి, నియోజకవర్గంలోని మండలాల, గ్రామాల, మున్సిపాలిటీల అభివృద్ధి తన బాధ్యత అని తెలిపారు. రాయపోలు గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానాన్ని తెలిపారు.





# సినిమా వార్తలు



# ఓవర్ టూ గ్రౌండ్..

## సినీతారల క్రికెట్ లీగ్ వచ్చేస్తోంది

ప్రతి ఏటా సినిమాలతో మాత్రమే కాదు.. క్రీడలతోనూ అలరించేందుకు హీరోలు సిద్ధమయ్యారు. ఇప్పటి వరకు తెరపై అలరించిన స్టార్స్ గ్రౌండ్‌లో అడుగుపెట్టనున్నారు. సినీ హీరోస్ అంతా అలరించే సీసీఎల్ (సెలబ్రిటీ క్రికెట్ లీగ్) మళ్లీ వచ్చేస్తోంది. ఈ ఏడాది సీజన్‌తో అభిమానులను అలరించనున్నారు. ఈ ఏడాది సీసీఎల్ (సెలబ్రిటీ క్రికెట్ లీగ్) జనవరి 16 నుంచి ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మ్యాచ్‌లను జియో హాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ సీజన్‌లో మొత్తం ఎనిమిది జట్లు తలపడనున్నాయి. వైజాగ్ వేదికగా ప్రారంభం కానున్న ఈ సీజన్‌లో తెలుగు వారియర్స్ తన తొలి మ్యాచ్ భోజ్‌పురి దబాంగ్‌స్‌తో తలపడనుంది. సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు హైదరాబాద్ వేదికగా జరగనున్నాయి.

# డైరెక్టర్‌ను హత్తుకున్న మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన చిత్రం 'మనశంకర వరప్రసాద్‌గారు'. ఈ మూవీ సంక్రాంతి కానుకగా ఈ రోజే థియేటర్ల లో విడుదలైంది. తొలిసారి వీరిద్దరి కాంబోలో వస్తోన్న మూవీ కావడంతో ఫ్యాన్స్‌లోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇవాళ విడుదలైన ఈ సినిమాకు అందుకు తగ్గట్టుగానే పాజిటివ్ టాక్ వస్తోంది. తొలి షో నుంచే ఆడియన్స్ నుంచి సూపర్ హిట్ అనే కామెంట్స్ వస్తున్నాయి. దీంతో మూవీ టీమ్ సంబురాల్లో మునిగిపోయింది. మనశంకర వరప్రసాద్ గారు మూవీకి హిట్ టాక్ రావడంతో అనిల్ రావిపూడిని మెగాస్టార్ అభినందించారు. చిరు హత్తుకున్న వీడియోను డైరెక్టర్ అనిల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా మెగాస్టార్ స్వీట్స్ తినిపించారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన నెటిజన్స్ సూపర్ హిట్ కాంబో అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా.. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటించగా.. వెంకీమామ కీలక పాత్రలో మెరిశారు.

# చీకటిలో.. శోభిత సినిమా ట్రైలర్ చూశారా?

అక్కినేని కోడలు శోభిత ధూళిపాళ పెళ్లి తర్వాత చేస్తున్న ఫస్ట్ ప్రాజెక్ట్ చీకటిలో. ఈ సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో రిలీజవుతోంది. సోమవారం (జనవరి 12న) ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇందులో శోభిత క్రైమ్ యాంకర్ సంధ్యగా కనిపించింది. మొదట జర్నలిస్ట్‌గా పనిచేసినా.. తర్వాత జాబ్ నచ్చలేదని మానేసి పాడ్‌కాస్ట్ ప్రారంభించింది. ఆ పాడ్‌కాస్ట్‌కు చీకటిలో అన్న టైటిల్ ఖరారు చేసింది.

**క్రైమ్ యాంకర్‌గా శోభిత**

సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అందులో మాట్లాడింది. ఎంత పెద్ద క్రిమినల్ అయినా ఏదో ఒక తప్పు చేస్తాడు అంటూ ఓ సీరియల్ కిల్లర్ గురించి ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టింది. దీంతో సదరు సీరియల్ కిల్లర్.. చిమ్మ చీకటిలో ఇంకో ప్రాణం గాల్లో కలిసిపోతుందని ముందుగానే వార్నింగ్ ఇస్తాడు. మరి అతడిని హీరోయిన్ పట్టుకుంటుందా? అదే సమయంలో అతడి బారి నుంచి తనను తాను రక్షించుకుంటుందా? అన్న విశేషాలు సినిమా చూసి తెలుసుకోవాల్సిందే!

**సినిమా**

చీకటిలో మూవీలో శోభితతో పాటు విశ్వదేవ్ రాచకొండ, చైతన్య విశాలక్ష్మి, ఈషా చావ్లా, జాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్, రవీంద్ర విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించగా శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ సినిమా జనవరి 23న నుంచి తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానుంది.

# బిజీ బిజీ

హీరో ప్రభాస్ ఫుల్ బిజీ బిజీ కాబోతున్నారు. ఆయన హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలజీ సినిమా 'కల్కి 2898 ఏడీ'. 2024 జూన్ 27న విడుదలైన ఈ సినిమా దాదాపు రూ.1000 కోట్లకు పైగా కలెక్షన్స్‌ను రాబట్టింది. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'కల్కి 2'ను ప్రకటించారు మేకర్స్. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ని ఫిబ్రవరి నుంచి ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నారట నాగ్ అశ్విన్. ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారు ప్రభాస్. వచ్చే నెలలో ఆయన ఇండియాకు తిరిగి వచ్చినవెంటనే 'కల్కి 2898 ఏడీ' చిత్రీకరణలో పాల్గొంటారు. ఈ షెడ్యూల్‌లో కమల్‌హాసన్ కూడా పాల్గొనే అవకాశాలు ఉన్నాయనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఇక ఈ సినిమాతో పాటుగా 'ఫౌజి', 'స్పిరిట్' చిత్రాలు కూడా చేస్తున్నారు ప్రభాస్. ఈ సినిమాల చిత్రీకరణలను ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలనుకుంటున్నారట. ఇలా బ్రేక్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత వరుస సినిమాలతో ప్రభాస్ ఫుల్ బిజీగా ఉంటారని ఊహించవచ్చు. ఈ సంగతి ఇలా ఉంచితే.. ప్రభాస్ హీరోగా నటించిన 'ది రాజాసాబ్' ఈ నెల 9న విడుదలైంది. ఈ సినిమాకు మూడు రోజుల్లోనే రూ.183 కోట్లు వచ్చాయని చిత్రయూనిట్ పేర్కొంది.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com.
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034